నేడు విద్యుత్‌ ఉండని ప్రాంతాలు



మోతీనగర్‌: విద్యుత్‌ మర్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో శుక్ర వారం విద్యుత్‌ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రాకేష్‌ గౌడ్‌ గురువారం ఓ ప్రకట నలో తెలిపారు. గాయ త్రినగర్‌ ఫీడర్‌ పరిధిలో ఉదయం 11 నుంచి 11.30 గంటల వరకు వివేకానందనగర్‌, పర్వత్‌ నగర్‌ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతం, వివేకానం దనగర్‌ ఫీడర్‌ పరిధిలో ఉదయం 11 నుంచి 12 గంటల వరకు గాయత్రినగర్‌, జ్యోతి నగర్‌, చం ద్రగార్డెన్‌ ప్రాంతం, పర్వత్‌నగర్‌ ఫీడర్‌ పరిధిలో ఉదయం 11 నుంచి 12.30 గంటల వరకు పర్వత్‌నగర్‌ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతం, ప్రభుత్వ పాఠశాల ప్రాంతం, జేపీ నగర్‌లలో విద్యుత్‌ నిలిపివేయనున్నట్లు తెలిపారు. విని యోగదారులు సహకరించాలని కోరారు.

కూకట్‌పల్లి: విద్యుత్‌ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్‌ నిలిపివేయనున్నట్లు విద్యుత్‌ ఏఈ గురువారం ఓ ప్రకటనలో తెలి పారు. శుక్రవారం ఉదయం 11 నుంచి 4 గం టల వరకు గోకుల్‌ ప్లాట్స్‌, భగత్‌సింగ్‌ నగర్‌ ఫీడర్‌ల పరిధిలో గోకుల్‌ప్లాట్స్‌, 6వ ఫేజ్‌, ఎస్పీ నగర్‌లోని కొంత భాగం, భగత్‌ సింగ్‌నగ ర్‌లో విద్యుత్‌ సరఫరాలో అంతరాయం కలుగ నుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

విజేతలకు బహుమతులు అందజేత



బహుమతి అందజేస్తున్న కార్పొరేటర్‌ సతీష్‌గౌడ్‌

బాలానగర్‌: మహా శివరాత్రి జాగరణలో భాగంగా ఉదయ్‌ ముదిరాజ్‌ ఆధ్వర్యంలో భగత్‌సింగ్‌ పార్కులో క్రికెట్‌ పోటీలను కార్పొరే టర్‌ పండాల సతీష్‌గౌడ్‌ ప్రారంభించారు. పోటీల అనంతరం గురువారం ఇందిరాగాంధీ పురంకు చెందిన టీం అక్రంకు, రన్నరప్‌గా నిలి చిన పవన్‌ టీంలకు బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో సాయినాథ్‌ గౌడ్‌, తేజ, గట్ల శేఖర్‌, రోహిత్‌, బిజ్జు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



యాదగిరి (ఫైల్‌)

మూసాపేట: ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టే షన్‌ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. మూసాపేట జనతానగర్‌కు చెందిన వి. యాదగిరి (58) ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇళ్లల్లో ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. యాదగిరికి ఆరోగ్యం కూడా బాగుండదని ఆయన కుమారుడు తెలిపారు. కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తు న్నారు. సుమారు సంవత్సరం క్రితం తప్పిపో యాడని తెలిపారు.

శిఖా యాదగిరి గౌడ్‌ మృతి

మోతీనగర్‌: అల్లాపూర్‌ డివిజన్‌ శివాజీనగర్‌ సంక్షేమ సంఘం అధ్యక్షుడు విజయగౌడ్‌ తం డ్రి శిఖా యాదగిరి గౌడ్‌ గురువారం మృతి చెం దారు. విషయం తెలుసుకున్న అల్లాపూర్‌ డివి జన్‌ కార్పొరేటర్‌ సబిహా బేగం యాదగిరి గౌడ్‌ పార్థివ దేహంపై పూలమాలేసి నివాళులర్పిం చారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

2న వైద్య శిబిరం



నిజాంపేట్‌ : ప్రగతినగర్‌, సుందరయ్య భవ నం, మిథిలానగర్‌ కమాన్‌ దగ్గర మార్చి 2వ తేదీన ఉదయం 7 నుంచి 9 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురు వారం ఓ ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరం లో బీపీ, షుగర్‌ తదితర పరీక్షలు నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా పిక్సల్‌ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9348581024 / 9247490627 నంబర్‌లో సం ప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

నిజాంపేట్‌ : నిజాంపేట్‌లోని సాయినాథుని ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సంద ర్భంగా గురువారం అత్యంత వైభవంగా శివ పార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వహిం చారు. భక్తులు పూజలు నిర్వహించారు. అనం తరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ట్రస్ట్‌ సభ్యులు ఏనుగుల రాజశేఖర్‌రెడ్డి, ఏనుగుల చంద్రశేఖర్‌ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి ఆధ్వర్యంలో జాగరణలో పాల్గొన్న అతిథులు



మల్లికార్జున స్వామి దేవాలయంలో అన్నదానంలో పాల్గొన్న భక్తులు



ముగిసిన శివరాత్రి వేడుకలు

- ఆలయాల వద్ద అన్నదానం
- శివపార్వతుల కల్యాణంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

కూకట్‌పల్లి జోన్‌బృందం : మహాశివరాత్రి సం దర్భంగా శివపార్వతుల కల్యాణం వైభవంగా జరి గింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బుధవారం రాత్రి జాగరణతో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉపవాస దీక్షలను విరమించారు. ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కూకట్‌పల్లి, ఆల్విన్‌కాలనీ ఫేజ్‌2లోని మల్లికార్జున స్వామి దేవాల యంలో శాంతి కల్యాణం నిర్వహించారు. అమ్మవా ర్లకు ఒడిబియ్యం పోసి ముత్తయిదువులకు వాయినాలు అందించారు. కుంకుమార్చనలు కొన సాగాయి. అదేవిధంగా కైత్లాపూర్‌ గ్రౌండ్స్‌లో శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి ఆధ్వర్యంలో జాగరణను నిర్వహించారు. కార్యక్రమానికి బీసీదళ్‌ జాతీయ అధ్యక్షులు దుండ్ర కుమార స్వామి, సీబీఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ, బీసీ కమిషన్‌ మాజీ చైర్మన్‌ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత పాల్గొన్నారు.



అవంతినగర్‌ తోట శివాలయంలో శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న భక్తులు

యువత క్రీడల్లో రాణించాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కేపీహెచ్‌బీ డివి జన్‌, 9వ ఫేజ్‌లోని గ్రౌండ్‌లో గురువారం తెలం గాణ జాగృతి స్టూడెంట్స్‌ ఫెడరేషన్‌ ఆధ్వర్యంలో స్పోర్ట్స్‌ మీట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడా పోటీల ద్వారా పోటీతత్వం పెరిగి లక్ష్యం వైపు పరుగెడతారని తెలి పారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు మందడి శ్రీని వాసరావు, జూపల్లి సత్యనారాయణ, డివిజన్‌ అధ్య



బౌలింగ్‌ వేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

క్షులు కృష్ణారెడ్డి, రాజేష్‌, గోపి, నారాయణరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

నేడు పార్కులను పరిశీలించనున్న ఎమ్మెల్యే

కూకట్‌పల్లి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం కేపీహెచ్‌బీ డివిజన్‌లో పర్యటించ నున్నట్లు కార్పొరేటర్‌ మందడి శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8.30 గంటలకు మలేషియన్‌ టౌన్‌షిప్‌ వెనుక వైపు 5 ఎకరాల్లోని పార్కు పరిశీలన, రోజరీ స్కూల్‌ ముందు ట్రయాం గిల్‌ పార్కు, 4వ ఫేజ్‌ బస్టాప్‌ థీమ్‌ పార్కు, బస్తీ దవాఖానా ముందు గల పార్కును పరిశీ లించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పాల్గొని ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

2న డెర్మటాలజీ, ఈఎన్‌టీ ఉచిత వైద్య శిబిరం

ఆల్విన్‌కాలనీ: రాందేవ్‌రావ్‌ ఆసుపత్రిలో మార్చి 2వ తేదీన డెర్మటాలజీ, ఈఎన్‌టీల నం దు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి సీఈఓ డాక్టర్‌ యోబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపు నందు చెవి నొప్పి, వినికిడి నష్టం, చెవి నుంచి ద్రవం విడుదల, తల తిరగటం, ముక్కు మూసుకు పోవటం, ముక్కు నుండి రక్తం కారుట, ముక్కు నొప్పి, గొంతు నొప్పి, దగ్గుకి ఈఎన్‌టీ వైద్యులు లావణ్య ఆధ్వర్యంలో చికిత్స నిర్వహి స్తారు. అదే విధంగా మొటిమలు, బొల్లిమ చ్చలు, మంగు మచ్చలు, గజ్జి, తామర, ఇతర మచ్చలు, దురదలు, దద్దుర్లు, అలర్జీలు, జుట్టు రాలటం, బట్టతల, చుండ్రు, పేను కొరుకుడు, గోరు చుట్టు ఇన్‌ఫెక్షన్‌లకు డాక్టర్‌ సి. స్వామి వైద్య పరీక్షలు, సలహాలు అందజేస్తారని తెలిపారు. డాక్టర్‌ల సలహా మేరకు సీబీపీ ఏఈసీ, ఐజీఈ, ఎనిమియా ప్రొఫైల్‌, పీటీఏ, ఐఎంపీ, ఓఏఈ ఉచితంగా చేయనున్నట్లు తెలి పారు. వినికిడి పరికరాల మీద ప్రత్యేక డీఎం క్యాంప్‌ ఉంటుందని పేర్కొన్నారు. ఉచిత క్యాంప్‌ డాక్టర్‌ కమలాకర్‌, ఎండీ విక్రందేవ్‌ రావు, మీరారావు, ప్రశాంత్‌ రెడ్డి, అపర్ణల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



మోతీనగర్‌: మహా శివరాత్రి పండుగ సందర్భంగా గురువారం అల్లాపూర్‌ డివిజన్‌ వి. రామారావు నగర్‌ శివాలయం ఆవరణలో ఆలయ కమిటీ, సం క్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మహా శివరాత్రి సం దర్భంగా అహర్నిశలు కృషి చేసిన అర్చకులకు భక్తులు, ఆలయ కమిటీ, సంక్షేమ సంఘం ప్రతిని ధులు సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ బీసీ సెల్‌ నియోజకవర్గ అధ్యక్షులు నాగుల సత్యం, ఎస్‌. నరసింహ, శివయ్య, రాజు, చారి, సాంబ, సుభాష్‌ రెడ్డి, వెంకటయ్య యాదవ్‌, శ్రీను, కృష్ణ, ముందయ్య, బొదయ్య తదితరులు పాల్గొన్నారు.

స్టార్టప్‌ వ్యవస్థ బలోపేతమే లక్ష్యం

టీహబ్‌-ఎన్‌ఎస్‌ఆర్‌సీఈఎల్‌, ఐఐఎం బెంగళూరు ఎంఓయూ

రాయదుర్గం: భారతదేశంలో స్టార్టప్‌ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి హైదరాబాద్‌ నాలెడ్జి సిటీలోని టీహబ్‌ ప్రాంగణంలో టీహబ్‌-ఎన్‌ఎస్‌ఆర్‌సీఈఎల్‌, ఐఐఎం బెంగళూరుతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు గురువారం ప్రక టించారు. ఈ ఒప్పందంలో భాగంగా ఎన్‌ఎస్‌ఆ ర్‌సీఈఎల్‌ సీఈఓ ఆనంద శ్రీ గణేష్‌, ప్రోగ్రామ్‌ మేనేజర్లు విశాల్‌, కార్తీక్‌కుమార్‌ చౌదరి, టీహబ్‌ ఇన్‌చార్జి సీఈఓ సుజిత్‌ జాగిర్దార్‌, అధికారులు పాల్గొన్నారు. బెంగళూరు, హైదరాబాద్‌లోని పర్యావరణ వ్యవస్థలలో మహిళల నూతన ఆవి



కార్యక్రమంలో సంస్థ సీఈఓ ఆనందశ్రీగణేష్‌, టీహబ్‌ ఇన్‌చార్జి సీఈఓ సుజిత్‌జాగిర్దార్‌ తదితరులు

ష్కరణలు, వ్యవస్థాపకులుగా ఎదిగేందుకు గొప్ప అవకాశాలను అందించడానికి రెండు సం స్థలు సమిష్టిగా కృషి చేస్తాయి. కార్యక్రమంలో టీహబ్‌, ఎన్‌ఎస్‌ఆర్‌సీఈఎల్‌ సంస్థల ప్రతిని ధులు పాల్గొన్నారు.

చెరువుల సంరక్షణ అందరి బాధ్యత

ఎమ్మెల్యే గాంధీ

చందానగర్‌ : చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పీఏసీ చైర్మన్‌, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. గురువారం హఫీజ్‌పేట్‌ డివిజన్‌ పరిధిలోని కొత్తకుంట చెరువు సుందరీకరణ, పునరుద్ధరణ పనులు పూర్తైన నేప థ్యంలో కార్పొరేటర్‌ జగదీశ్వర్‌గౌడ్‌, ఐటీ కంపెనీ ప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ, జెన్‌ పాక్‌, యునైటెడ్‌ వే హైదరాబాద్‌ ఐటీ కంపె నీతో పాటు సీఎస్‌ఆర్‌ ఫండ్స్‌ ద్వారా సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తు తరా లకు నీటి కొరత రాకుండా ఇప్పటి నుంచి నీటి వన రులు కాపాడుకోవాలన్నారు. మురుగు నీరు కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టు పైప్‌లైన్‌ నిర్మించామన్నారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులను సుందరీకరిస్తామన్నారు. పర్యావరణం పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఐటీ సంస్థ ప్రతినిధులు, జీహెచ్‌ఎంసీ అధికారులు, కాంగ్రెస్‌ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేస్తున్న న్యూ ప్రశాంత్‌నగర్‌ కాలనీవాసులు

మియాపూర్‌: కాలనీలో నెలకొన్న సమస్య లను దశలవారీగా పరిష్కరిస్తానని కార్పొరే టర్‌ ఉప్పలపాటి శ్రీకాంత్‌ అన్నారు. మియా పూర్‌ డివిజన్‌ పరిధిలోని న్యూ ప్రశాంత్‌నగర్‌ కాలనీ, వెల్ఫేర్‌ అసోసియేషన్‌ సభ్యులు గురువారం కార్పొరేటర్‌ శ్రీకాంత్‌ను కలిసి కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సమస్యలపై చర్చించారు.అనంతరం కార్పొ రేటర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్‌ అధ్యక్షులు ఉదయ్‌కు మార్‌, అసోసియేషన్‌ సభ్యులు రవీందర్‌ రెడ్డి, రంగారావు, సుధాకర్‌రెడ్డి, రామచం ద్రారెడ్డి, విక్రమ్‌, లక్ష్మణ్‌ తదితరులున్నారు.

మంచినీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి

- కార్పొరేటర్‌ సబిహా బేగం

మోతీనగర్‌: అల్లాపూర్‌ డివిజన్‌ పరిధిలోని అల్లాపూర్‌ మెయిన్‌రోడ్డు పెట్రోల్‌ పంపు వద్ద మంచినీరు కలుషి తమై సరఫరా అవుతున్నాయని స్థానికులు కార్పొరే టర్‌ సబిహా బేగం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆమె జలమండలి డీజీఎం శివ, మేనేజర్‌ అన్వేత్‌లతో కలిసి గురువారం పనులను పరిశీలించారు. మంచి నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాల న్నారు. పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అం దుబాటులోకి తీసుకురావాలని సూచించారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్‌ సబిహా బేగం తదితరులు

ప్రమాదకరంగా విద్యుత్‌ ఫ్యూజ్‌ బాక్స్‌

మూసాపేట: బాలాజీనగర్‌ డివిజన్‌ పరిధిలోని శివశక్తి నగర్‌లో విద్యుత్‌ ఫ్యూజ్‌ బాక్స్‌ ప్రమాద కరంగా ఉంది. కాలనీ ప్రధాన రహదారిలో రోడ్డుపై చిన్నారులకు సైతం అందే ఎత్తులో ఫ్యూజ్‌బాక్స్‌ తెరిచి ఉంది. నిత్యం చిన్నారులు పాఠశాలలకు వెళ్లే దారి కావడం, చిన్నారులు రోడ్డుపై ఆడుకుంటూ ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని చిన్నారుల తల్లి దండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు మార్లు ఎలక్ట్రికల్‌ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఫ్యూజ్‌ బాక్స్‌కు మూత ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



సంస్కృతం, ఆంగ్ల భాషను నేర్చుకోవాలి



హెచ్‌సీయూలో జరిగిన అంతర్జాతీయ సమావేశంలో పాల్గొన్న అతిథులు

- విస్తృత పరిజ్ఞానంతో పరిశోధనల్లో మరింత ప్రామాణికత
- తెలుగు విశ్వవిద్యాలయం మాజీ వీసీ భూమయ్య

రాయదుర్గం: పరిశోధనలో నూతన అంశాలను వివ రించడానికి తెలుగుతో పాటు సంస్కృత, ఆంగ్లభాష లను నేర్చుకోవాలని తెలుగు విశ్వవిద్యాలయం మాజీ వైస్‌చాన్స్‌లర్‌ ఆచార్య అనుమాండ్ల భూమయ్య పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని హెచ్‌ సీయూలో స్కూల్‌ ఆఫ్‌ హ్యూమానిటీస్‌, తెలుగు విభాగం సంయుక్త ఆధ్వర్యంలో తెలుగుశాఖ అధ్య క్షుడు ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షతన 'తెలుగు భాషా సాహిత్యాల పరిశోధన-పర్యావ లోచన' అనే అంశంపై గురువారం రెండురోజుల అంతర్జాతీయ సదస్సును ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏదైనా పరిశోధన అనేది విస్తృత అంశాల పరిజ్ఞానం తో మరింత పరిపుష్టం అవుతుందన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్‌ ఆచార్య వెలుదండ నిత్యానందరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో తగినంత మంది అధ్యాపకులు లేకపోవడంతో పరిశో ధనలు తగ్గుముఖం పడుతున్నాయన్నారు. సీనియర్‌ పాత్రికేయులు డాక్టర్‌ కె శ్రీనివాస్‌ మాట్లాడుతూ తమతమ సామాజిక, ప్రాంతీయ అస్తిత్వాలను అన్వేషించే దిశగా పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందన్నారు .ప్రతి అంశంపై పూర్తి అవగాహన అవస రమని ఆయన సూచించారు. పెన్సిల్వేనియా విశ్వ విద్యాలయం ఆచార్యులు అఫ్సర్‌ మాట్లాడుతూ అమెరికా, మరికొన్ని దేశాల్లో తెలుగు భాషా సాహి త్యాలను నేర్చుకోవడం, అధ్యయనం చేయడం ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్నాయన్నారు. కార్య క్రమంలో వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు దార్ల వెంకటేశ్వరరావు, గోనానాయక్‌, పమ్మి పవన్‌కు మార్‌, వారిజారిణి, త్రివేణి వంగరి, ఆచార్య పేట శ్రీనివాసులురెడ్డి, బూదాటి వెంకటేశ్వర్లు, సి.ఖాసీం, డాక్టర్‌ లక్ష్మణ చక్రవర్తి, డాక్టర్‌.రజని, విజయ్‌కు మార్‌, వెల్దండి శ్రీధర్‌, సంగిశెట్టి శ్రీనివాస్‌లు పత్ర సమర్పణ చేశారు. ఈ సమావేశంలో భూక్యా తిరుప తి, డాక్టర్‌ భుజంగరెడ్డి, డాక్టర్‌ బాశెట్టి లత, విద్యా ర్థులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ ఎంఎంటీటీసీ ఇన్‌చార్జ్‌ డైరెక్టర్‌గా ప్రొ.వెంకటరమణ

రాయదుర్గం: హైదరాబాద్‌ సెంట్రల్‌ యూనివర్సిటీలోని మాలవ్య మిషన్‌ టీచర్‌ ట్రైనింగ్‌ సెంటర్‌ (ఎంఎంటీటీసీ) ఇన్‌చార్జి డైరెక్టర్‌గా సీనియర్‌ ప్రొఫెసర్‌ వి వెంకటరమణ నియమితులయ్యారు. ఆయన హెచ్‌సీ యూలోని స్కూల్‌ ఆఫ్‌ మేనేజ్‌మెంట్‌ స్టడీస్‌ ప్రొఫెసర్‌గా కొనసాగుతు న్నారు. ఎంఎంటీటీసీ ద్వారా ఉపాధ్యాయులు/ అధ్యాపకుల సామర్థ్యాన్ని శిక్షణ ద్వారా పెంపొందించడానికి పనిచేస్తుంది. బోధన, పరిశోధన, ప్రచు రణలు, పేటెంట్లు, సంస్థాగత అభివృద్ధిలో భారతీయ విలువలను పెం పొందించడమే లక్ష్యంగా ఈ మిషన్‌ పని చేస్తుంది.



వైభవంగా బ్రహ్మోత్సవాలు

- కీసరగుట్టలో నాలుగో రోజుకు వేడుకలు
- భక్తుల ప్రత్యేక పూజలు, అభిషేకాలు
- స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం పూజ
- రాత్రి వైభవంగా విమానరథోత్సవం

కీసర: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కనుల పండు వగా కొనసాగుతున్నాయి. నాలుగో రోజు వేదపండి తులు గురువారం ఉదయం స్వామి సన్నిధిలో గర్భా లయంలోని స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం పూజ చేశారు. మరోవైపు ఆలయం పక్కన గల యాగశాల్లో టీటీడీ వేద పాఠశాల పండి తులు గణపతిశర్మ, వేద విద్యార్థులతో కలిసి రుద్ర స్వాహాకార హోమాన్ని నిర్వహించారు. అలాగే సాముహిక అభిషేకాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి 7 గంటలకు ప్రదోషకాల పూజ, హారతి, మంత్ర పుష్పం తదితర పూజలు నిర్వహిం చారు. రాత్రి 8 తర్వాత కొండ దిగువన గల పార్క్‌ సమీపంలో స్వామివారికి విమాన రథోత్సవాన్ని వైభ వంగా చేపట్టారు. ఆలయ చైర్మన్‌ తటాకం నారాయణ రథానికి పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. తెల్లతామర కొలను వరకు కొనసా గిన రథోత్సవంలో భక్తులు పాల్గొన్నారు.

- స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సం ఖ్యలో కీసరగుట్టకు తరలివచ్చారు. స్వామిదర్శ నానంతరం ఆంజనేయస్వామి ఆలయ సమీపం లో గల శివలింగాలకు అభిషేకాలు నిర్వహిం చారు. కాగా మహాశివరాత్రి అర్ధరాత్రి లింగోద్భ వకాలంలో గర్భగుడిలో స్వామివారికి వేద పండి తులు వైభవంగా సంతతధారాభిషేకం చేశారు. ఆలయం ఎదురుగా శివలింగాలు ఉండడంతో భక్తులు కూడా పూజలు నిర్వహించారు.




బ్రహ్మోత్సవాల్లో నేటి పూజలు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు (శుక్రవారం) ఆలయంలో పలు పూజలు నిర్వహిం చనున్నారు. ఉదయం 5.30 నిమిషాలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, సాము హిక అభిషేకాలు, (కల్యాణ మండపంలో) ఉదయం 7 గంటలకు అన్నాభిషేకం, రాత్రి 7 కు ప్రదోషకాలపూజ, హారతి, మంత్రపుష్పం, రాత్రి 8 గంటలకు వసంతోత్సవం, పుష్ప యాగం, పూజలు నిర్వహించనున్నారు.



కీసరగుట్టలో దర్శనానికి బారులు తీరిన భక్తులు



యాగశాలలో కలశపూజ చేస్తున్న వేదపండితులు, వేదపాఠశాల విద్యార్థులు